తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
06 జనవరి 2026
పేజీలు : 12
Follow :

రోడ్డు భద్రత నిబంధనలు పాటించి

ప్రతి ఉద్యోగి

# స్ఫూర్తిగా నిలవాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో జనవరి 5 (జనంసాక్షి)**

రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాటించి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంపై అధికారులకు పలు సూచనలు చేశారు. జనవరి ఒకటి నుంచి నెలాఖరు వరకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని దీనిని మరింత పగడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా జిల్లా అధికారులు వారి సిబ్బంది రోడ్డు భద్రత నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. చాలామంది జిల్లా అధికారులు వారి సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్నారని అదేవిధంగా కారు నడిపేటప్పుడు సీట్ బెల్టులు వేసుకోకపోవడం గమనించడం జరిగిందన్నారు. అందువల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. ఇక నుండి ఐ.డి.ఒ.సి లోపలికి వచ్చే ప్రతి ద్విచక్ర వాహనం దారుడు హెల్మెంట్ లేకుండా వస్తె ముందు జరిమానాలు వేయడం జరుగుతుందని, అయిన తీరు మార్చుకోకపోతే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే విషయం పై అధికారులు తమ దిగువ శ్రేణి సిబ్బందికి సరైన సూచనలు, ఆదేశాలు ఇవ్వాలని సూచించారు .ఆర్టీసీ, లారీ, ఆటో డ్రైవర్లకు ఈ మాసంలో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే 12 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, అక్కడ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతపై సమన్వయంతో పనిచేస్తామని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, రోడ్డు రవాణ అధికారి మానస, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


**మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మించాలి**

వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ డి సునీత హాజరయ్యారు.ఈ సందర్భ ంగా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ బాలాజీ నాయక్ వివరాలు తెలిపారు. 2017–25 మధ్యకాలంలో 25 కేసులు నమోదైనట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సూచించారు. మెడికల్ దుకాణాలలో ఆల్ప్రాజోలం వంటి డ్రగ్స్ ను డాక్టర్ సిఫారసు చేయకుండా ఇవ్వవద్దని ఆదేశించారు. అనుమతులు లేకుండా అలాంటి డ్రగ్స్ ఎవరైనా అమ్మితే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. కాగా సంబంధిత అధికారి స్పందిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై *మిగతా 3లో..*

గురుకులాల బలోపేతానికి

# రూ. 10.65 కోట్లు మంజూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి బ్యూరో, జనవరి 05 (జనం సాక్షి)**

వనపర్తి నియోజకవర్గం లోని పలు విద్యాసంస్థల బలోపేతంపై శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే 1. ఖిల్లా ఘణపురం మండల బాలుర ఆశ్రమ పాఠశాల లో డార్మెటరీ, డైనింగ్ హాల్ నిర్మాణాలకు రూ.2 కోట్లు, 2. వనపర్తి మండలం మర్రికుంట లోని బాలికల గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో డైనింగ్ హాల్, వంట గదుల నిర్మాణానికి రూ 1.50 కోట్లు, 3. మర్రికుంట బాలికల గిరిజన గురుకుల పాఠశాల అధ్యాపక నివాస సముదాయం నిర్మాణానికి రూ 1.50 కోట్లు, 4. పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండ రాజపేట శివారులోని బాలుర గిరిజన గురుకుల పాఠశాలలో డైనింగ్ హాల్, అధ్యాపక నివాస సముదాయ భవన నిర్మాణాలకు సంబంధించి రూ 3 కోట్లు, 5. అర్బన్ రెసిడెన్షియల్ బాలుర వసతి గృహ నిర్మాణానికి 2.65 కోట్ల రూపా యలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఇందుకు సంబంధించిన పనుల ప్రారంభానికి టెండర్ ప్రక్రియ కొనసాగుతున్నాయని, ఈ భవన నిర్మాణాల తో నియోజకవర్గ పరిధిలోని విద్యా సంస్థల న్నీ బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.

బేటి బచావో బేటి పడావోతో

# బాలికలకు బంగారు భవిష్యత్తు

- విద్యా క్రీడా రంగాల్లో ప్రతిభ చూపిన బాలికలకు అవార్డులు
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 5 (జనంసాక్షి)**

బేటి బచావో బేటి పడావో ద్వారా బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో విద్యా, క్రీడా రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సోమ వారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య కిట్లు, అవార్డు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలోనూ ముందంజలో నిలుస్తూ జిల్లాకు గర్వకా రణంగా మారుతున్నారని, ప్రభుత్వం బాలికల సాధికారతకు *మిగతా 3లో..*



## సోలిపూర్ రైస్ మిల్లులో విజిలెన్స్ సోదాలు

**ఖిల్లా ఘనపురం జనవరి 5 (జనం సాక్షి):**

మండల పరిధిలో లోని ఓ రైస్ మిల్ లో హైదరాబాద్ విజిలెన్స్ ఉన్నత అధికా రులు పరిశీలించడం జరిగింది. మూడు రైస్ మిల్లుల ధన్య నిల్వలు వాటి వివ రాలపై సంబంధిత రైస్ మిల్ యజమా నులను ప్రశ్నించారు. అనంతరం గోదాంలో ఉన్న ధన్యపు బస్తాలను పరిలించి లెక్కించారు. సింధు ఇండట్రీస్ రైస్ మిల్ సోలిపూర్, నవ్య రైస్ మిల్ చెన్నూర్ గోపాలపేట, సింధు రైస్ మిల్ సోలిపూర్, మూడు మిల్లులకు కలిపి ఒకే గోదాంలో ధాన్యం నిల్వ చేయడంతో అవకాతోవకాలు జరుగుతు న్నాయనే ఫిర్యాదు మేరకు పూర్తి విచారణ చేస్తున్నామని విజిలెన్స్ అధికారులు సి.ఐ. గణేష్ ఎం.ఆర్.ఓ. రాజేశేఖర్, డి.సి.టి.ఓ. సురేష్‌లు అన్నారు. మరో రెండు రోజుల విచారణ జరిపితే గాని పూర్తి వివరాలు తెలియవు అని విజిలెన్స్ అబధికారులు తెలిపారు.

# పేకాట రాయుళ్ల పట్టివేత

- రూ. 26.183 నగదు స్వాధీనం - మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



**పాపన్నపేట, జనవరి 5 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కొత్తలింగాయి పల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, పాపన్నపేట పోలీస్ సిబ్బంది సంయుక్తంగా సోమవారం జూదం ఆడుతున్న ప్రదేశంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. దాదిగారి కృష్ణగౌడ్,పుట్టిబాగయ్య, వగ్గ యాదయ్య, మెగావత్ కిషన్, నీరుడి లక్ష్మణ్,అదే విధంగా *మిగతా11లో*



## ప్రజావాణిలో ఫిర్యాదులు

చిలప్ చేడ్, 05 జనవరి జనంసాక్షి: మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం లో జగ్గంపేట గ్రామనికి సంబందించిన ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో వున్నందున గతంలో ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేక పోవడతో ఈ ప్రజావాణి కార్యక్రమంలో నూతననంగా పాఠశాల భవనంను మంజూరు చేయగలరని జగ్గంపేట మాజీ సర్పంచ్ సికింద్రాపురం పోచయ్య వినతి పత్రం ఇచ్చారు.

## నాగసముద్రాల గ్రామంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం



నాగసముద్రాల జనవరి 05 (జనం సాక్షి): మండలంలోని నాగ సముద్రాల గ్రామంలో సర్పంచ్ పెరుక సరిత – రామచంద్రం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులలో భాగంగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసిబి సహాయంతో తొలగించి శుభ్రం చేశారు. ఎస్సీ కాలనీలోని మురుగు కాలువలో ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త చేదారమును తొలగించి మురుగునీరు బయటికి వెళ్లేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అలాగే గ్రామంలోని ప్రతి వార్డుల్లో ఉన్న ప్రతి సమస్యను తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మక్తల్, జనవరి 05 (జనంసాక్షి): మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ లో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55% మార్కులతో పాసై ఉండాలని అలాగే నెట్, సెట్, పీహెచ్ డీ ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 8వ తేదీ ఎంపిక పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.




# పయనీర్స్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, అర్టిప అధికారులు**

సంగారెడ్డి టౌన్ జనవరి 05 (జనం సాక్షి)
రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సురక్ష అభియాన్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జనవరి5 నుండి 9 వరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రోడ్ సురక్ష అభియాన్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని జనవరి 5 నుంచి 9 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తెలిపారు. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం సంగారెడ్డిలోని పయనీర్స్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగా హన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసిం గ్‌లు, రోడ్డు గుర్తులను పాటించడం ఎంతో ముఖ్య మని విద్యార్థులకు వివరించారు. వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని, అతివేగం ప్రాణాంతకమని హెచ్చరించారు. ఈ అవగాహన శిబిరంలో జిల్లా రవాణా అధికారి




అరుణ, సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్, ప్రొబేషనరీ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొని రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించి, వారు తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి రోడ్డు భద్రతా సందేశాన్ని విస్తృతంగా చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో పయనీర్స్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల వివరాలు ఇవ్వండి

ఊర్కొండ జనవరి 05, (జనం సాక్షి) : ఊర్కొండ గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు ఇవ్వాలని ఉరుకొండ గ్రామస్తులు తాహసిల్దార్ యూసుఫ్ అలీకి వినతిపత్రం అందజేశారు. ప్రతి ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే నంబర్ పోరంబోకు, గవర్నమెంట్ ల్యాండ్, స్మశాన వాటిక, చెరువు, కాలువ, రోడ్డు, పాఠశాల మొదలైన ప్రభుత్వ భూములు పహాణి రికార్డుల్లో ఎలా నమోదు అయ్యాయో సంబంధిత ప్రతులు ఇవ్వాలని ఆర్టీఐ ద్వారా ఎమ్మార్వో కు ఇచ్చిన వినతి పత్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్, మనోహర్, బండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన నరేష్



గద్వాల నడిగడ్డ,జనవరి 5(జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖకు నూతన రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గోరంట్ల నరేష్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాచకొండ కమిషనరేట్‌లో ఆర్ ఎస్ఐగా విధులు నిర్వహించిన నరేష్ ఇటీవల పదోన్నతి పొంది జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఆర్.ఐ. నరేష్ జిల్లా ఎస్పీకి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన నరేష్‌కు ఎస్పీ హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి అనేది గౌరవంతో పాటు మరింత బాధ్యతను తీసుకువస్తుందని పేర్కొన్న ఎస్పీ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీస్ శాఖ ప్రతిష్ఠను నిలబెట్టే విధంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో జనవరి 5 (జనంసాక్షి)
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీల ను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలోని సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, హైదరాబాద్ నుంచి జిల్లాకు వచ్చిన ప్రజా వాణి ప్రత్యేక అధికారి సహదేవ్ తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్క రించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్‌లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో యూరియా బస్తాల నిల్వ

**జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్**

నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 05 (జనం సాక్షి) : నారాయణపేట జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన యూరియా బస్తాల నిల్వ ఉందని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు. మండలం వారీగా జిల్లాలో ఉన్న యూరియా నిల్వలుదామరగిద్ద మండలంలో 1199 బస్తాలు,ధన్వాడ మండ లంలో 1582 బస్తాలు,కోస్గి మండలంలో 2731బస్తాలు,కృష్ణ మండలంలో 1714బస్తాలు, మద్దూరు మండలంలో 178 0బస్తాలు,మాగనూర్ మండలంలో 4149బస్తాలు, మక్తల్ మండలంలో బస్తాలు మరికల్ మండలంలో 2219బస్తాలు, నారాయణపేట మండలంలో 3376 బ స్తాలు, నర్వా మండలంలో 2691 బస్తాలు, ఉట్కూర్ మండలంలో 1089బస్తాలుమొత్తం 29943 యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని తెలిపారు. అలాగేమార్కెఫెడ్ లో మరో 38045 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు. వచ్చే మూడు నెలలకు జిల్లాకు అవ సరమైన యూరియా కొరకు పై అధికారులకు నివేదిక పంపడమైనది ప్రతి వారం జిల్లాకు అవసరమైన మేర యూరియా కేటాయించ బడుతుందన్నారు. మండలాల్లో వేసిన పంటల ఆధారంగా యూరియా పంపి ణీ చేయడం జరుగుతుం దన్నారు.రైతులు యూరియా గురించి ఆందోళన చెందకుం డా, వారి అవసరం మేరకు యూరియా కొనుగోలు చేయాలనీ అధికారులకు సూచించారు. రైతులకు యూరియా పంపిణీ చేయాలని,అధికారులు సరైన ప్రణాళికలు వేస్తూ రైతులకు సరిపడా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిస్కారమే లక్ష్యం

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

**చేర్యాల జనవరి 05 (జనంసాక్షి) :**
దోపిడీ వ్యవస్థ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని, ఓట్లు, సీట్ల కోసం కాదు ప్రజా సమస్యల పరిస్కారమే లక్ష్యం పని చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం సీపీఐ మండల కోశాధికారి నంగి కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఈ అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం కొంతమంది కమ్యూనిజం అయిపోయిందని మాట్లాడుతున్నారని, ప్రజల పక్షన ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ నిరంతరం తమ పార్టీ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటుందన్నారు. దోపిడీ వ్యవస్థ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని స్పష్టం చేశారు. దేశంలో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బీజేపీ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తోందని మండిపడ్డారు. ఈ శక్తులను ఎదిరించేం దుకు వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. నాటి త్యాగాల స్ఫూర్తితో ప్రజా పోరాటాల నిర్మాణంతో పాటు ప్రజల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.




స్థానికంగా చేర్యాల మున్సిపాలిటీలో సమస్యలు నెలకు ఉన్నాయని రోడ్డుకు ఇరువైపులా పలుచోట్ల డ్రైనేజీ మురికి కాలువలు నిర్మించడంలో పూర్తిగా విఫలమ య్యారని విమర్శించారు. మురికి నీటితో దుర్గంధం వెదజల్లుతూ దోమలు విజృంభిస్తున్నాయని అధికారులు, కాంట్రాక్టర్ తీరిపై మండిపడ్డారు. స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశం లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య,పొన్నబోయిన శ్రీనివాస్, నంగి సత్తయ్య, కర్రె నర్సిరెడ్డి, సత్తాల మహేష్, ప్రేమ్ కుమార్, కిష్టయ్య, మహేందర్, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ పాలకవర్గం

**సదాశివపేట జనవరి 5 (జనం సాక్షి)**
మండలంలోని మియాపూర్ పంచాయతీలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిశారు. మండల పరిధి నిజాంపూర్ గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డి, ఉప సర్పంచ్ చిట్కుల బుచ్చిరములు ,వార్డు మెంబర్లతో సోమవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను సదాశివపేటలో తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించి సన్మానించారు. అనంతరం గ్రామ బిఆర్ఎస్ నాయకులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి మద్దతు సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పక్షాన అద్భుతంగా కృషి చేసిన నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్,గ్రామ మాజీ సర్పంచ్ కరుణాకర్, మాజీ ఉప సర్పంచ్ రవి,గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్,నాయకులు రాజశేఖర్ రెడ్డి, మధు మోహన్ రెడ్డి, వార్డు మెంబర్లు,మాజీ వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం అందరు కలసి పని చేయాలి

**- సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్**



**వనపర్తి బ్యూరో జనవరి 5 జనంసాక్షి**
శ్రీరంగాపూర్ మండలంలో ,వెంకటాపూర్ గ్రామపంచాయతీ లో నూతనంగా ఎన్నికైన సర్పంచు ఉపసర్పంచు వార్డు సభ్యులను వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనములోశంకర్ గౌడ్ అభినందించారు. సర్పంచ్ భారతి యెల్లా గౌడ్ ఉపసర్పంచ్ శాముల్ వార్డు సభ్యులు అశోక్, బాలరాజు, ఈశ్వరమ్మలను పలుస శంకర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధి కోసం రాజకియాలకు అతితంగా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రథమ పౌరులుగా గ్రామానికి మంచి పేరు తిసుకు రావాలన్నారు. మహాత్మాగాంధీ కలలుకన్న స్వరాజ్యం తీసుకుని రావాలన్నారు. సర్పంచ్ గా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అందరి సహకారముతో అభివృద్ధి చేయాలన్నారు. సంక్షమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో సాగాలని కోరారు. ఈ ప్రోగ్రాంలో తాటిపాముల ఉపసర్పంచ్ కురుమూర్తి, మాజీ సర్పంచ్ బజారయ్య, బోయాశ్రీను, గంధంస్వామి, రంజిత్,తులసి తడితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావోతో బాలికలకు బంగారు భవిష్యత్తు




అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్బోధించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా బాలికలు రాణిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షంచారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక బ్యాగ్, ట్రాక్ సూట్, వాటర్ బాటిల్, మోటివేషనల్ పుస్తకం, టీ-షర్ట్‌తో పాటు అవార్డు సర్టిఫికెట్‌ను అందజేశారు.

**జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి అవార్డులు అందుకున్న విద్యార్థులు**
ఎం. రంజన్ కుమారి, భావన, మాల్విక, అశ్విని, ఋత్విక రెడ్డి, వైష్ణవి, ఎం. శైలజ, పి. గౌతమి, భూమిక, ప్రవలిక. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు , సబ్ కలెక్టర్ ఉమా హారతి,జిల్లా సంక్షమ అధికారి కె. లలిత కుమారి, జిల్లా సమన్వయకర్త పల్లవి, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- జిల్లా ఎస్పీసునిత రెడ్డి**

**వనపర్తి బ్యూరో జనవరి 5 జనంసాక్షి :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.




# ప్రతి ఉద్యోగి రోడ్డు భద్రత నిబంధనలు పాటించి స్ఫూర్తిగా నిలవాలి

చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లాలోని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని, మైనర్లకు చిన్న పిల్లలకు కల్లు ఇవ్వకుండా దుకాణదారులకు సూచన చేయాలని అబ్కారి శాఖ అధికారికి సూచించారు. కల్లు లో అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. చిన్నపిల్లలకు కల్లు అమ్మిన దుకాణాల లైసెన్స్ రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి సాగు పై వ్యవసాయ విస్తర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఒలపై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి, ఇదివరకే ఏర్పాటు చేసి ఉంటే యాక్టివేట్ చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల సరఫరా పై అనుమానిత ప్రాంతాల్లో దృష్టి సారించి విద్యార్థులను డ్రగ్స్ వైపు మల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సునీత మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజా యి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఈగల్ టీం ఆధ్వర్యంలో కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపడతామ న్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై పూర్తిగా దృష్టి సాధించి ఎఫ్ఐఆర్ లు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**- ఎస్పీ శ్రీనివాస రావు**

**గద్వాల నడిగడ్డ,జనవరి 5(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు స్వయంగా స్వీకరించారు. బాధితుల సమస్యలను ఎస్పీ సావధానంగా విని, సంబంధిత అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయా ఫిర్యాదులకు సంబంధించిన పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో నిరంతరం సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని



తెలిపారు.గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉంటానని తెలిపారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో న్యాయం జరగలేదని ఎవరైనా భావిస్తే,నేరుగా తమను కలిసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. భూ వివాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్టం మరియు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. భూ వివాదాలకు సంబంధించినవి 5, గొడవలకు సంబంధించినవి 2, భార్యాభర్తల మధ్య గొడవలు 3, ఇతర అంశాలకు సంబంధించినవి 1 ప్రజావాణి కార్యక్రమం ద్వారా బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు.




## నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాలెండర్ ఆవిష్కరణ

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 5(జనం సాక్షి) :** తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ను నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్, సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నర్సింగ్ సిబ్బంది అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ, డా. రాఘవేందర్, మెడిసిన్ హెచ్ ఓడి నజ్మ, పాథాలజీ ఎచ్ఓడి సుందరీ దేవీ, నర్సింగ్ సూపరినింటెండేట్ కల్పన, యూనియన్ ప్రెసిడెంట్ కవిత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి షబ్బీర్, జనరల్ సెక్రెటరీ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ హనుమంతు, విజయ్ కుమార్, ఈసీ మెంబర్స్ అనసూయమ్మ, నారాయణమ్మ, అచ్యుత్ రెడ్డి, పల్లవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా, దీక్షత్ , ఆంజనేయులు, వినోద్, పర్వీన్ ,జమున తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను సవరించండి

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి**



**మక్తల్, జనవరి 05 (జనంసాక్షి)**
మక్తల్ మున్సిపల్ ముసాయిదా జాబితాను సవరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ కు బిజెపి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ లోని 16వార్డులలో డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు లో ఫోటో లేకుండా ఇచ్చిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు ను గుర్తించడం కష్టంగా ఉందని అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్నటువంటి వ్యక్తులు మక్తల్ మున్సిపాలిటీలో కి దొంగ ఓట్లు రావడం జరిగిందని తెలిపారు. కావున దొంగ ఓట్లను ఎంక్వయిరీ చేసి తొలగించి ఫోటోతో కుడిన డ్రాఫ్ట్ లిస్ట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్చేడు మల్లికార్జున్, కొండయ్య, రేణుక నరసింహ, రాం మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులు ఆకస్మిక తనిఖీ

**- ఈపాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు**
**- ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి**
**- రేవల్లి మండల వ్యవసాయ విస్తరణాధికారి వినీత్ కుమార్**

**రేవల్లి, జనవరి 05 (జనంసాక్షి)**
రేవల్లి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, కేశంపేటలోని హకా ఫార్మర్ సర్వీసు సెంటర్ ఎరువుల దుకాణాలలో రేవల్లి మండల వ్యవసాయ విస్తరణాధికారి వినీత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్స్ అందరూ కూడా ఫెర్టిలైజర్ లైసెన్స్, ఫెర్టిలైజర్ రిజిస్టర్ మెయింటేన్ చేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు మాత్రమే అమ్మాలని తెలియజేశారు. రైతులకు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఈ పాస్ మెషిన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని అన్నారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మాలని డీలర్స్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 5(జనం సాక్షి):** మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వల్ల గానీ, ఇతర ఏవిధమైన వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లయితే భయపడకుండా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, గృహ హింసకు గురైన వారు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టప్రకారం ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాలలు,పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్లు, గ్రామాలు, కాలనీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు



గురైనప్పుడు, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల్లో వేధింపులకు గురైనప్పుడు, అలాగే బాలికలపై లైంగిక వేధింపులు జరిగినప్పుడు వెంటనే షీ టీమ్ పోలీసులను సంప్రదిస్తే సత్వర న్యాయం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళలు సోషల్ మీడియా అయిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే వేళ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నేరుగా ఫిర్యాదు చేయలేని వారు షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712670398 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## చైనా మాంజా అమ్మిన, వాడిన చర్యలు

**- మూగజీవాల పాలిట మృత్యుపాశం చైనా మాంజా**
**- జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్**

**జడ్చర్ల, జనవరి 5 (జనంసాక్షి):** సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో గాలిపటాలు ఎగురవేసేందుకు ప్రాణాంతకమైన చైనా మాంజా వాడిన, అమ్మిన కఠిన చర్యలు తప్పవని జడ్చర్ల పట్టణ సిఐ కమలాకర్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా జడ్చర్ల పట్టణంలో ఈ మాంజాను విక్రయించిన లేదా వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు సీఐ కమలాకర్ సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు కిరాణా, పతంగుల షాపులలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ కమలాకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం చైనా మాంజాను విక్రయించిన, నిలువ చేసిన జైలు శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా విధించడం జరుగుతుందని, చైనా మాంజాదారం మాత్రమే కాదని అది ఒక ప్రమాదకరమైన ఆయుధం వంటిదని, ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి గొంతుకు ఈ దారం చుట్టుకొని ప్రాణాంతక గాయాలు అవుతాయని, చెట్లు, విద్యుత్ తీగలకు చిక్కుకున్న ఈ దారం మూగజీవాల పాలిట మృత్యుపాశంగా పక్షల రెక్కలను, ప్రాణాలను హరిస్తుందని, పిల్లలు చైనా మాంజా వాడకుండా తల్లిదండ్రులు పర్యవేక్షంచాలని, మీ ప్రాంతాలలో ఎక్కడైనా మాంజా విక్రయిస్తున్న, వాడిన 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. తనిఖీలలో ఎస్ఐలు మల్లేష్, జయప్రసాద్, ఖాదర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణికి 22 ఫిర్యాదులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 5 (జనం సాక్షి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను అధికారులకు సూచిం చారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదు లు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యా దులను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమ స్యలను సత్వరమే పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## పేట ప్రగతికి పునాది వేసిన బిజెపి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు వినోద్**

**నారాయణపేట జనవరి 5(జనం సాక్షి):** నారాయణపేట పట్టణ ప్రగతికి 1987లోనే అప్పటి మున్సిపాలిటీ తొలి మహిళా, బిజెపి మొదటి చైర్మన్ లలితా నాగురావు పునాది వేశారని పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ అన్నారు.



సోమవారం ఆయన పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు వడ్డే దత్తు,నక్క సత్యనారాయణతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ పట్టణానికి తొలి మహిళా బిజెపి చైర్మన్‌గా లలిత నాగు రావు చేసిన అభివృద్ధి పనులు నేటికీ కనబడుతున్నాయని అన్నారు. ఆమె హయాంలో వీధి వీధికి అంతర్గత శాబాధ్ ఫ్లోరింగ్ రోడ్లు,మహిళకు కమ్యూనిటీ హాళ్లు,కుట్టు మిషన్ కేంద్రాలు,కమ్యూనిటీ మరుగు దొడ్లు,అప్పట్లోనే పట్టణంలో విధి విధికి బోర్లు వేసి రోజు రెండు పూటలా తాగు నీరు అందించారని అన్నారు. అలాగే ఆమె హయాంలోనే మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదించారు అని తెలిపారు. అనంతరం స్వర్గీయ మాజీ బిజెపి మున్సిపల్ చైర్మన్ గడ్డం సాయిబన్న హయాంలో మున్సిపల్ కాంప్లెక్స్ ను ప్రారంభించారని అలాగే సత్యసాయి నీటి పథకం ద్వారా తాగునీరు అందించారని వీధివీధిలో సిసి రోడ్లు వేయడం జరిగిందని వివరించారు. ఆయన తరువాత రాంచందర్ సాఖరే అభివృద్ధిని కొనసాగించారని అన్నారు. అలాగే బిజెపి పాలనలోనే బిజెపి ముందిపల్ పాలకవర్గం పట్టణంలో ప్రధాన రహదారి విస్తరణకు ప్రతిపాదించి తీర్మానించడం జరిగిందని అన్నారు. ఇలా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తు అధికారంలో లేని సమయంలో బిజెపి ఉద్యమాలు చేసి అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. పట్టణంలో మరింత అభివృద్ధి కోసం పట్టణ ప్రజలు బిజెపికి అండగా నిలవాలని కోరారు.

## పేటలో ఎస్సీ వార్డుల సంఖ్య పెంచాలి

**నారాయణపేట జనవరి 5(జనం సాక్షి):** నారాయణపేట మున్సిపాలిటీలో ఎస్సీ వార్డుల సంఖ్య పెంచాలని కోరుతూ సోమవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.




పట్టణంలో గత 50 ఏళ్ల నుంచి కేవలం ఎస్సీ రిజర్వ్‌గా కేవలం రెండు వార్డులను మాత్రమే కేటాయిస్తున్నారని అన్నారు. పట్టణంలో ఎస్సీల జనాభా పెరిగిన వార్డులను పెంచడం లేదన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఈ ఎన్నికల్లోనే ఎస్సీ వార్డులను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శరణప్ప,మాజీ కౌన్సిలర్‌లు సూర్యకాం థ్,విజయలక్ష్మ,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఎస్టి సెల్ అధ్యక్షుడిగా సక్కులాల్ రాథోడ్

**న్యాల్ కల్, జనవరి 5, (జనం సాక్షి) :**
న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టిసెల్ అధ్యక్షుడిగా సక్కులాల్ రాథోడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఆదివారం సాయంత్రం ముంగి గ్రామ శివారులోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన పార్టీ సమావేశంలో ఎంపిక చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులు, ఉప సర్పంచులుగా ఘన విజయం సాధించడంతో అభినందన, సన్మానసభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముంగి గ్రామ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ రెడ్డి,



రుక్మాపూర్ సర్పంచ్ సురేష్, జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు గౌసోద్దీన్, పార్టీ శ్రేణులు గోపాల్ రెడ్డి, ప్రకాష్ రాథోడ్, షఖీల్, సిద్ధారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వినోద్ చౌహాన్, శెట్టి నాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**కోహెడ జనవరి 05 (జనం సాక్షి):**
మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సర్పంచ్ గా గెలిచిన బోయిని సంపత్‌కు అలాగే గౌడ సంఘం సభ్యులు వార్డు సభ్యులుగా గెలుపొందిన చెప్పాల భారతి - చంద్రయ్య, పడాల రజిని- రాజులను గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని నూతన ఎల్లమ్మ దేవాలయం వద్ద ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ మాట్లాడుతూ నా మీద అభిమానం చూపించి నన్ను సర్పంచ్‌గా గెలిపించిన మీ అందరికి ఈ ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించి గ్రామస్తుల అందరి అభిమానం పొందుతానని అన్నారు. అలాగే మీ అందరికి నా కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.





## గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

**టేక్మాల్, జనవరి 5 (జనం సాక్షి):** టేక్మాల్ మండల పరిధిలోని బోడగట్టు గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. మెదక్ డి ఎల్‌డిఎ ఈఓ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ సౌమ్య, టేక్మాల్ డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు. డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ పాడిపశువుల్లో గర్భకోశ నివారణకి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూంరెడ్డి, సిబ్బంది హనుమంతు, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, గోపాలమిత్ర రవీందర్, దీపక్ కుమార్, దేవరాజ్, గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్, హాస్పిటల్ సిబ్బంది ఆనంద్, పాడి రైతులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

**సదాశివపేట జనవరి 5 (జనం సాక్షి)**
ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.
సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామానికి చెందిన జహీదాభి (రూ.53,000), రాములమ్మ (రూ.60,000) గత కొంతకాలంగా



అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, మంజూరైన చెక్కులను సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, రాజు, ప్రభు, నవీన్ యాదవ్, సురేష్, సామెల్, బాబు ,చోటు, బాలయ్య, నాగేష్, నవీన్, యాదుల్ తదితరులు పాల్గొన్నారు.

**60**
**గిరిజన తండాను అభివృద్ధి చేసుకుందాం**
**మహమ్మదాబాద్ జనవరి 5 జనం సాక్షి :**
గిరిజన తండాను అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ సోమ్లా నాయక్ అన్నారు. నూతనంగా కార్యవర్గం ఏర్పడిన తర్వాత సోమవారం నాడు మొదటి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా, సర్పంచ్ సోమ్లా నాయక్ మాట్లాడుతూ, తండాలను గ్రామాన్ని అభివృద్ధి చెందాలంటే తండవాసులు అందరం కలిసి కలిసికట్టుగా పనిచేస్తే తండా అభివృద్ధి చెందుతుందని ఎల్కిచెరువు సర్పంచ్ సోమ్లా నాయక్ తెలిపారు. సందర్భంగా,బోయగుడిసెలో ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమ్లా నాయక్, ఉప సర్పంచ్ శంకర్ నాయక్, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తండావాసులు, పంచాయతీ కార్యదర్శి మాణ్యమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కేశవులు, పాల్గొన్నారు.

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తా**
**- ఎల్కిచెరువు తండా సర్పంచ్ సోమ్లా నాయక్.**

హెల్కిచెరువు తండా సర్పంచ్‌గా నన్ను గెలిపించిన తండావాసులకు రుణపడి ఉంటా. అలాగే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా అలాగే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తా. ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా నాకు తెలియజేయాలి.



# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**మక్తల్, జనవరి 05 (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యాంజనేయులు తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 60 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించగా కంటి శస్త్ర చికిత్స అవసరమైన 30 మందిని పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి వేలాదిమందికి ఉచిత కంటి చికిత్సలు నిర్వహించామని, దీంతోపాటు ఇతర సేవా కార్యక్రమాలు సైతం చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, అంబాదాస్ రావు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, బి. రమేష్, శరణప్ప, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ముర్తుజాపూర్ సర్పంచ్ నాగమ్మ

**- పార్టీలోకి ఆహ్వానించిన జహీరాబాద్ ఎంపీ**



**న్యాల్ కల్, జనవరి 4, (జనం సాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షమ పథకాలను ఆకర్షితులై స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించిన సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యాల్ కల్ మండలం, ముర్తుజాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ నాగమ్మ,మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డిలు ఆదివారం నారాయణఖేడ్ లోని జహీరా బాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ నివాసంలో చేరారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉప సర్పంచ్ దయానంద్, ప్రేమ్ కుమార్, ఆజాం పటేల్, రాజేష్, మాణిక్ రెడ్డి, రమేష్, జీవన్ రావు,దినకర్, విజయ్ కుమార్, అఖిల్, పండరి, రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

**వెల్దుర్తి జనవరి 5 జనం సాక్షి**
గత రెండు రోజుల క్రితం వెల్దుర్తి వైస్ ఎంపీపీ చిన్న కుమారుడు ఎలేందర్ గౌడ్ మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సోమవారం పరామర్శించారు. అతి చిన్న వయసులో ఆయన మరణం సుధాకర్ గౌడ్‌కి తీరని లోటని ఆయనకు ఆమె మనోధైర్యాన్ని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమేష్ గౌడ్, కోదండ కృష్ణ గౌడ్ శాకారం శ్రీనివాస్ గౌడ్ జగ్గా అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





54

**స్నేహితుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత**

**మహమ్మదాబాద్,గండీడ్, జనవరి 5 జనంసాక్షి :** గండీడ్ మండల కేంద్రానికి చెందిన మోర కేశవులు అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పదో తరగతి స్నేహితులు, అంత్యక్రియల కోసం అందరూ కలిసి రూ.20 వేల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో జనవరి 5 జనంసాక్షి :** వనపర్తి పట్టణం,15వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ, వదినమ్మ బండారు యశోద గత మూడు రోజుల క్రితం తుది శ్వాస విడిచారు. సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని ఇచ్చారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, డానియల్, భాగ్యరాజ్, జోహార్ హుస్సేన్ , సయ్యద్ జమీల్, చిట్యాల రాము, ఆరిఫ్, మందరాము, ఖాదర్, వజ్రాల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాల నిర్వహణకు కార్యాలయ స్థల పరిశీలన

**నాగర్ కర్నూల్ జనవరి 5 (జనంసాక్ష):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ప్రతినెల నిర్వహించే సదరం శిబిరాల కొరకు కార్యాలయ భవన స్థల పరిశీలనను సోమవారం నాడు అదనపు జిల్లా కలెక్టర్ దేవ సహాయం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఓబులేష్, పంచాయత్ రాజ్ ఈ.ఈ.కేంచే విజయ్ కుమార్ ఆసుపత్రి అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న భవన గదులు మరియు ఇతర ఖాలి స్థలం, ఫర్నిచర్ అదేవిధంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఖాళీ స్థలము మరియు గదులను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కార్యాలయ ఉపసంచాలకులు సీ.జే.వసంత్ కుమార్, కార్యాలయం సూపర్డెంట్ మిర్ గాలిబ్ అలీ, డిఆర్ డి ఓ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.





# రెవిన్యూ డివిజన్, బస్ డిపో మంజూరు చేయండి

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, జనవరి 5 (జనంసాక్ష):**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జడ్చర్ల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు జడ్చర్లను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, బస్ డిపోను మంజూరు చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం అసెంబ్లీ జీరో అవర్‌లో నియోజకవర్గ అభివృద్ధికి సౌకర్యాలను కల్పించాలని మాట్లాడారు. 20 మండలాలున్న నాగర్ కర్నూల్ జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు ఉండగా, 17 మండలాలు, 306 రెవెన్యూ గ్రామాలు కలిగిన మహబూబ్ నగర్ జిల్లాలో కేవలం 1 రెవెన్యూ డివిజన్ ఉండటం శోచనీయమన్నారు. 10.12 లక్షల జనాభా, 6.43 లక్షల ఎకరాల భూమి ఉన్న జిల్లాలో 1 డివిజన్ ఉండటం వల్ల ప్రజలు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నియోజకవర్గంలోని ఊర్కొండ మండలాన్ని నాగర్ కర్నూల్ డివిజన్‌లో కలపడం వల్ల జడ్చర్లకు అన్యాయం జరిగిందని, అందుకే జడ్చర్లను వెంటనే కొత్త రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరారు. జడ్చర్ల పట్టణం 44వ నంబర్, 167వ నంబర్ జాతీయ రహదారులకు కూడలిగా ఉందని, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని, 2 జాతీయ రహదారుల జంక్షన్ అయిన జడ్చర్లలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలనేది ప్రజల చిరకాల వాంఛ అని, దీనిని వెంటనే మంజూరు చేయాలని, నవాబుపేట మండలంలోని కొల్లూరును కొత్త మండలంగా చేయాలని, జడ్చర్ల రూరల్ మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేయాలని



ప్రతిపాదించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడి ప్రజా ప్రతినిధులు నోరు విప్పక పోవడం వల్లే సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు ప్రజలు నాకు అవకాశం ఇవ్వడంతో తాను మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తెలిపిన అంశాలను ప్రభుత్వం తరపున మంత్రి కొండా సురేఖ నోట్ చేసుకున్నట్లు ప్రకటించారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరు

**ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు**

**వనపర్తి బ్యూరో జనవరి 5 జనం సాక్షి**
వనపర్తిలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు తమ తండ్రి పేరును పెట్టడం గర్వించదగ్గ విషయమని, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జయరాములు, కూతురు కవిత, కుమారుడు వశిష్టలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ తండ్రి స్వర్గీయ జయరాములు ,వనపర్తి శాసనసభ్యులుగా నియోజకవర్గంకు ఎంతో సేవ చేశారని, గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా నియోజకవర్గంలో ఉన్న మా నాన్న పేరును ప్రస్తావించలేదని, నేడు మీరు మా నాన్న సేవలను గుర్తించి ఆయన పేరును ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు పెట్టడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని, వారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే నీ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు, పేరును ఇప్పుడు నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నామకరణం చేసేందుకు చేయవలసిన పనులు పూర్తయ్యాయన్నారు. ఎటువంటి అవసరాలు ఉన్న తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన దృష్టికి తీసుకురావాలన్నారు.



**డిజిపి నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు**

## కానిస్టేబుల్స్‌కు రివార్డు

**సైబర్ క్రైమ్‌లో మంచి విధులకు గాను అందిన ప్రశంస పత్రం**

**ప్రశంసించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

**నాగర్ కర్నూల్ జనవరి 5 జనం సాక్షి**
తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన సైబర్ క్రైమ్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్‌లను ప్రతి జిల్లా నుండి బెస్ట్ ఫర్ఫార్మెన్స్ కలిగిన ఇద్దరు కానిస్టేబుళ్లను పిలిచి అప్రిసియేషన్ సర్టిఫికెట్‌తో పాటు రెండు వేల రూపాయలు రివార్డుగా ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 50 మందికి ఈ అప్రిసియేషన్ సర్టిఫికెట్, రివార్డు ఇవ్వడం జరిగింది. మన నాగర్ కర్నూలు జిల్లా నుండి ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ లకు సైబర్ క్రైమ్ లో మంచి విధులు నిర్వహిస్తున్నందుకు గాను 2000 రూపాయల రివార్డుతో పాటు అప్రిసియేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. దీనికిగాను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రశంసించి భవిష్యత్తులో ఇంకా ఎన్నో ప్రశంస పత్రాలు అందుకోవాలని ఆకాంక్షించారు.





# ఇళ్ల పట్టాల స్థలాన్ని చూపండి..

**-సర్పంచ్ రేణుక బిసన్న ఆధ్వర్యంలో వినతి..**



**మానవపాడు, జనవరి 5 జనం సాక్షి**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. ఎర్రవల్లి మండలం సాసనూల్ గ్రామంలో 1984 85లో సర్వేనెంబర్ 203లో ఎకరాల 2.19 గుంటల స్థలంలో 35 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని వాటికి స్థలాలు చూపనం దున భూమి విక్రయించిన యజమాని సుంకన్న పేరు పై మళ్లీ పట్టా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నా డని మాకు పట్టాలు ఇచ్చిన భూమిని ఎలా మారుస్తారని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మనారా యణకు సోమవారం సాసనూల్ గ్రామ సర్పంచ్ రేణుక బిసన్న ఆధ్వర్యంలో లబ్ధిదారులు వినతి పత్రంలో సమస్యలను తెలియజేశారు. తమకు 203లో ఇచ్చిన ఇంటి పట్టాలు ఎలా రద్దు చేస్తారని అంటే స్థలం యజమానికి పట్టా చేయకముందే మాకు ఇంకొక సర్వే నంబరు 202లో తమకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. తాము గత 40 ఏళ్ల నుండి ఇంటి స్థలాలు చూపుతారని ఆశగా ఎదురు చూశామని నేటి వరకు ఇంటి స్థలాలు ఎక్కడ ఉన్నాయో చూపనందున తాము ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ విచారణ చేసి 35 మందికి ఇంటి పట్టాల స్థలాలు చూపాలని వారు ఆ వినతి పత్రంలో కలెక్టర్ ను కోరారు.

# పీఆర్టీయు టీఎస్ వైభవంగా కాలమానిని ఆవిష్కరణ



**శ్రీరంగాపూర్ జనవరి 5 (జనం సాక్షి)**

పీఆర్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు వసంతపురం రాజు మరియు ప్రధాన కార్యదర్శి నాయిని విష్ణువర్ధన్ నాయుడు గార్ల ఆధ్వర్యంలో పీఆర్టీయు టీఎస్ దైనందిన కాలమానినిని శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ముఖ్య అతిథులు, అధికారులు మరియు యూనియన్ నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షమమే పీఆర్టీయు టీఎస్ ఎజెండాలి: లివసంతపురం రాజు, మండల అధ్యక్షులు సంఘం ఏర్పడి 50 ఏళ్లకు పైన అవుతున్నా సంఘం ఏర్పడ్డ నాటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షమం కోసం అవిశ్రాంతంగా పోరాడుతుందని పేర్కొన్నారు. గత పీఆర్సీ కమిటీ కేవలం 7.5 శాతం ప్రతిపాదించగా నాటి రాష్ట్ర అధ్యక్షులు నేటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గౌరవనీయులు పింగళి శ్రీపాల్ రెడ్డి గారి చలువతో 30 శాతం పీఆర్సీ సాధించిన సంఘం పీఆర్టీయు టీఎస్ అని ఉద్ఘాటించారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షమం కొరకు కొన్ని చర్యలు చేపట్టినా, ఇంకా చాలా సమస్యలు అనగా సీపీఎస్ విధానం రద్దు, హెల్త్ కార్డ్స్ అమలు, పెండింగ్ డీ.ఏ.ల మంజూరు, పెండింగ్ బిల్లుల చెల్లింపు లాంటి సమస్యలు రోజురోజుకు పేరుకు పోతున్నాయని వాటినన్నిటినీ త్వరగా క్లియర్ చేయాలని అదేవిధంగా తక్షణమే మెరుగైన ఫిట్మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవైపు ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూ, మరోవైపు ప్రభుత్వ పాఠశాలకు విచ్చేస్తున్న విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందిస్తున్నా మని పేర్కొన్నారు. అందుకే అత్యధిక రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పీఆర్టీయు టీఎస్ ప్రతినిధులు సాధించగలిగారని తెలిపారు.

కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల ఎంపీడీవో రవి నారాయణ , మండల విద్యాధికారి హనుమంతు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, శ్రీరంగాపూర్ సర్పంచ్ ముంత మద్దిలేటి , మాజీ ఎంపీటీసీ ఎల్లస్వామి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి గోవింద్, రామచంద్రయ్య , విష్ణు మరియు ప్రాథమిక సభ్యులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

# కార్యదర్శి రవి తేజ రెడ్డి ఎలాంటి అవినీతికి పాల్పడలేదు



**- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్**

**ఖిల్లా ఘనపురం, 05, జనవరి, (జనం సాక్షి) :**

ఖిల్లా ఘనపురం గ్రామ కార్యదర్శి అవినీతికి పాల్పడుతున్నట్లు ఇందిరమ్మ ఇళ్ల అనుమతుల కోసం డబ్బులు డిమాండ్ చేసి వాసులు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని కొందరు కావాలని కార్యదర్శి రవి తేజ పై లేని పోనీ ఆరోపణలు చేస్తున్న వారిపై త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ అన్నారు. సోమవారం గ్రామస్థులు, నాయకులతో కలసి ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లి ఇంచార్జ్ కు వినతి పత్రాన్ని అందచేశారు. అనంతరం నాయకులు ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ కార్యదర్శి పై లేని పోనీ ఆరోపణలు చేస్తూ క్షణకానందం పొందుతున్న వారు సరైన ఆధారాలు లేకుండా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న మంచి వ్యక్తి కార్యదర్శి రవి తేజ రెడ్డి పై ఆరోపణ సమాజసం కాదు ఇక ముందు ఇలాంటి ఆరోపణలు చేసే వారికీ సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి వి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆగారం ప్రకాష్ తో పాటు క్యామా శ్రీరాములు, వార్డు సభ్యులు గోదా ఆంజనేయులు గౌడ్, లింగ స్వామి, బెస్త గోపాల్, పోల్చటి శ్రీనివాసులు, మునుగాలా బాబు, యాదయ్య, నగేష్, శ్రీను, ముజహీద్, గుద్దేటి శేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సైకిలింగ్ పోటీలకు మక్తల్ విద్యార్థులు




**మక్తల్, జనవరి 05 (జనంసాక్షి )**

డిసెంబర్ 28 నుండి 30 వరకు మేడ్చల్ జిల్లా కీసరలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రోడ్ స్పీడ్ సైకిలింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి 16 మంది బాలబాలికలు పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి, 19 సంవత్సరాల లోపు 10కి.మీ. రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో వినయ్ కుమార్ (ఎడవెల్లి) అంబిక (ముడుమల్) జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన వినయ్ కుమారును, అంబికను ఈనెల 5 న మక్తల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మ రెడ్డి విద్యార్థులు సాధించిన సిల్వర్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. సీఐ రామ్లాల్, ఎస్సై భాగ్యలక్ష్మ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి సైకిలింగ్ పోటీలకు ఎంపిక కావడం ఆషామాసి కాదని, బి. గోపాలం సొంత ఖర్చులతో 70 ఏళ్ల వయసులో కూడా విద్యార్థులకు వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఇస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడలకు పంపడం గొప్ప విశేషమని తెలిపారు. జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన సైకిలింగ్ రైడర్స్ ఈనెల 12 నుండి 17 వరకు జార?ండ్ రాంచి లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ సైకిల్ పోటీలకు ఎంపికైన బాల బాలికలను నారాయణపేట జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి ఆఫీస్ ఇంచార్జ్ సాయినాథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రుద్ర సముద్రం రామలింగం, నర్వ గురుకుల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టీ. అవంతి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**చిన్నంబావి జనవరి 5 (జనం సాక్షి)**



చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగరాజు కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ వెంటనే స్పందించి రూ.50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇట్టి నగదు మొత్తాన్ని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, రామకృష్ణ, సుధాకర్, జగదీష్ బాధిత కుటుంబానికి అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ

**మల్దకల్ జనవరి 5 (జనంసాక్ష)**



మండల పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామ సర్పంచ్‌కే భగవంతుజన్మదిన సందర్భంగా సోమవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పెన్నులు అందజేశారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు నోటుబుక్కులు మెకానిక్ పేతురు, వార్డు మెంబర్ రాజశేఖర్,తిమ్మప్ప అందజేశారు. లోకేష్ గౌడ్ నుంచి ఐదో తరగతి విద్యార్థులకు పెన్నులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులుపటేల్ శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ గౌడ్, దేవన్న,మల్లప్ప,వెంకటన్న, ఆనందరాజు,దేవరాజు,రాజేష్ కిష్టప్ప,అగ్గిజయన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం



**మక్తల్, జనవరి 05 (జనంసాక్షి) :** మేడారంలో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని రాష్ట్ర మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇద్దరూ ఆహ్వానించారు. సోమవారం అసెంబ్లీ హాల్‌లో స్వయంగా ఆహ్వాన పత్రికను మంత్రి వాకిటి శ్రీహరికి అందజేశారు. ఈ నెల 29 న ప్రారంభం కానున్న ప్రపంచం లోనే అతి పెద్ద గిరిజన జాతర కు రావలసిందిగా మంత్రి శ్రీహరి కి ఆహ్వానం పలికారు. జాతరకు తాను తప్పకుండ వస్తానని ఇరువురు మంత్రులకు మంత్రి హామీ ఇచ్చారు.

## గిరిజన సర్పంచ్‌లను సన్మానించిన వడ్త్యావత్ రాజు నాయక్

**వెల్దండ జనవరి 05 ( జనంసాక్షి) :** వెల్దండ మండలంలో నూతనంగా గెలిచిన అల్లంతోట బావి తండా సర్పంచ్ రోజా అరుణ్ నాయక్, గానుగట్టు తండా సర్పంచ్ లచ్చిరాం నాయక్, ఉబ్బలగట్టు తండా సర్పంచ్ కేస్య నాయక్, తిమ్మినోనిపల్లి సర్పంచ్ హరికిషన్ కేస్లీ తండా సర్పంచ్ శ్రీను నాయక్ లను వెల్దండ మండల ఉపసర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రాజు నాయక్ సోమవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, సాజ్యా నాయక్, రాజశేఖర్, శివలాల్ , గిరిజన సంఘం నేతలు నర్సింగ్ నాయక్,సుధీర్ ,రమేష్ నాయక్, రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ జీవుల నాయక్, పలువురు గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.





## శివదీక్ష ప్రారంభించిన శివ స్వాములు

**మల్దకల్ జనవరి 05 ( జనంసాక్షి ) :** ఆదిశిలా క్షత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని క్షత్రపాలకుడైన శ్రీ ఈశ్వర ఆలయంలో సోమవారం దాదాపు 50మంది భక్తులు శివ దీక్షలు స్వీకరించారు. ఉదయం శివాలయంలో అభిషేకాలు పూజల అనంతరం గురుస్వామి ఆధ్వర్యంలో శివదీక్ష తీసుకుని 41 రోజులపాటు మండల దీక్ష నిర్వహిస్తున్నారు. రోజుకు ఒక్కసారి బిక్ష స్వీకరించి ఉదయం, సాయంత్రం శివార్చనలు నిర్వహిస్తూ మహాశివరాత్రి నాటికి శ్రీశైలానికి ఇరుముడితో శివ స్వాములు చేరుకుంటారు. కార్యక్రమంలో సిద్దయ్య తోపాటు శివ స్వాములు ఓబులేష్,పులిపాటి శ్రీనివాస్, లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లుపంపిణీ చేసిన గ్రామ సర్పంచు



**మల్దకల్ జనవరి 05 ( జనంసాక్షి) :** మండలంలోని పాల్వాయి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నూతన సర్పంచ్ సుజాతమ్మ ఆంజనేయులు చేతుల మీదుగా గ్రామంలోని వృద్ధులకు,వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లను అందజేశారు. పంచాయతీ కార్యదర్శి ఖాజా మైనుద్దీన్, నాయకులు ఖాజా హనుమన్న,టి.లక్ష్మణ్,కిష్టన్న, ఆనందం, ఆంజనేయులు, అశోక్, నాగరాజు,జయరాం లు,కె.బీసన్న,పోస్ట్ మాన్ రాధాకృష్ణ, ఉపసర్పంచ్ ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీకి దంపతులకు ఘన సన్మానం




**మహమ్మదాబాద్.జనవరి 5 జనంసాక్షి :** మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా పెళ్లిరోజు సందర్భంగా సోమవారం నాడు మహమ్మదాబాద్ మండల కేంద్రంలో తమ నివాసానికి వెళ్లి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇరువురికి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా అనుమానించారు. సర్పంచ్ అంజ్య నాయక్,డాక్టర్ అనిల్ కుమార్,పాత్రికేయ మిత్రులు దానకారి రవి,మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా

**- ట్రాన్స్పోర్ట్ అథారిటీ నెంబర్ పల్లి సతీష్ రెడ్డి**

**మానవపాడు, జనవరి 5 (జనం సాక్షి)**

రాష్ట్ర రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నెంబర్ పల్లి సతీష్ రెడ్డి, నారాయణపురం గ్రామ సర్పంచ్ లోకప్రియ, సోమవారం మానవపాడు మండలం నారాయణపురం గ్రామానికి బస్సు రిక్వెస్ట్ స్టాఫ్ నిలపాలని మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని వారు తెలిపారు. గ్రామ పజలకు నిరంతరం సేవే లక్ష్యంగా పని చేస్తానని ఆమె అన్నారు. సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.




# ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి కృషి చేయాలి

**- ముదిరాజ్ సంఘం మండల నాయకులు సాయిలు**

**ఖిల్లా గణపురం, 05, జనవరి, (జనం సాక్షి):**




ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షులు సాయిలు జిల్లా మత్స్యకారుల సొసైటీ వైస్ చైర్మన్ కృష్ణయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఇటీవల స్థానిక ఎన్నికలలో సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లుగా ఎన్నికైన ముదిరాజ్ కులస్తులను శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా అత్యధికంగా ముదిరాజులను గెలిపించుకుని రాజకీయంగా ముందుకు సాగాలని పలువురు వక్తలు సూచించారు. సెల్కే లాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ గిరిమ్మ ఎమ్మెల్యే మేఘ రెడ్డి స్వగ్రామంలో గెలుపొ ందడంతో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో గతకాడిపల్లి సర్పంచ్ జ్యోతి తో పాటు పలువురు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లతోపాటు యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు గోనెల శ్రీను మాజీ సర్పంచ్ దేవేందర్ రామచంద్రయ్య చెన్నయ్య గోపి శ్రీనివాస్ నాగన్న పలువురు ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పగండ్ల బిఎంసి అధ్యక్షులుగా కానుగుల రవికుమార్



**వెల్దండ జనవరి 05 ( జనంసాక్షి ) :** మండల పరిధిలోని కుప్పగండ్ల బీఎంసీ అధ్యక్ష లుగా కానుగల రవికుమార్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బిఎంసి అధ్యక్షులు రవికుమార్‌ను సర్పంచ్‌లు రైతులు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. బిఎంసి అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ బిఎంసి అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రైతులకు పాలసీతరలికరణ చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే స్లి తండా సర్పంచ్ శ్రీను నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,ఉప సర్పంచ్ జంగయ్య,నాయకులు నారకట్ల రమేష్,యాదవ్ శ్రీధర్,వెంకటయ్య,దినేష్ కుమార్,రాజు గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవ అవగాహన సదస్సు

**నారాయణపేట జనవరి 5 (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వం కళాశాల నందు జిల్లా ఆర్టిఏ నెంబర్ పోస్టల్ రాజేష్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన రోడ్డు భద్రత మహోత్సవాలు భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రివర్యులునరే వాకిడి శ్రీహరి ఆదేశాల మేరకు కోస్గి పట్టణంలో ఏడు ఎనిమిది తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు మొదటగా అవగాహన సదస్సు కలిగించారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాల బాలబాలికలకు అధ్యాపకుల సమక్షంలో అవగాహన సదస్సు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోడ్డు భద్రత పైన చిత్రలేఖనం పోటీ నిర్వహించడం జరిగింది, ప్రథమ బహుమతిగా 500 ద్వితీయ బహుమతిగా 300 తృతీయ బహుమతిగా 200 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ బహుమతులు ఎంబీఏ అధికారి బోధిశ్రీ బహుమతులు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై సూచనలు సలహాలు

**మక్తల్, జనవరి 05 (జనంసాక్షి)**




తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ జాబితా పై అభ్యంతరాలు సూచనలు ఇతర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితా తయారీ సవరణలు అభ్యంతరాల స్వీకరణ విధానం తదితరా అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో వోటర్ లిస్టులో తప్పుగా నమోదు అయిన వివరాలపై అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, సవరణకు అవసరమైన పూర్తి వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా అందిన సూచనలు, వివరాలను పరిశీలించి, నోటిఫికేషన్ లో పేర్కొన్న నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టబడతాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, మున్సిపల్ మేనేజర్, పట్టణానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం పని చేయాలి



**శ్రీరంగాపూర్ జనవరి 5 జనం సాక్ష.**

లిపలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లాలి శ్రీరంగాపూర్ మండలంలో ,వెంకటాపూర్ గ్రామపంచాయతీ లో నూతనంగా ఎన్నికైన సర్పంచు ఉపసర్పంచు వార్డు సభ్యులను వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనములోశంకర్ గౌడ్ అభినందించారు. సర్పంచ్ భారతి యెల్లా గౌడ్ ఉపసర్పంచ్ శ్రీ శాముల్ మరియు వార్డు సభ్యులు అశోక్, బాలరాజు, ఈశ్వరమ్మ, లను పలుస శంకర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడాడు ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధి కోసం రాజకియాలకు అతితంగా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ ప్రథమ పౌరులుగా గ్రామానికి మంచి పేరు తిసుకు రావాలన్నారు.మహాత్మాగాంధీ కలలుకన్న స్వరాజ్యం తీసుకుని రావాలన్నారు. సర్పంచ్ గా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అందరి సహకారముతో అభివృద్ధి చేయాలన్నారు. సంక్షమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో సాగాలని కోరారు.ఈ ప్రోగ్రాం లో తాటిపాముల ఉపసర్పంచ్ కురుమూర్తి,తడితరులు పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికా దాడిని ఖండించండి




**- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**సంగారెడ్డి టౌన్ జనవరి 05 (జనం సాక్ష)** వెనిజులాపై అమెరికా దాడిని ఖండించాలని, ప్రపంచ బందిపోటులాగా అమెరికా వెనెజులా మీద అమానుషంగా విరుచుకు పడి దురాక్రమణ దాడి చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తీవ్రంగా ఖండించారు. తన పెత్తనాన్ని నిలబెట్టుకునేందుకు ముఖ్యంగా ఆయిల్ కంపెనీల ఒత్తిడికి లొంగి వాళ్ల ప్రయోజనాల కోసం వెనుజులా మీద అమెరికా దాడి చేసిందన్నారు. అమెరికా యుద్దోన్మాద చర్యలతో ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లుతుందన్నారు. సోమవారం సంగారెడ్డిలో సిపిఎం ఆధ్వర్యంలో వెనిజులపై దాడిని ఖండిస్తూ సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ వెనిజులా దేశ అధ్యక్షులు నికోలస్ మధురో అతని భార్యను తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రపంచం యావత్తు ఈ దాడిని ముక్తకంఠంతో ఖండిస్తుందని పేర్కొన్నారు. ఒక సార్వభౌమత్వ దేశం మీద, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు మదురో ఆయన కుటుంబాన్ని అక్రమంగా నిర్బంధించి అమెరికాకు తరలించడాన్ని తప్పుబట్టారు. వీరిపై విచారణ చేసి శిక్షస్తామనే హక్కు అమెరికాకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. అమెరికా ఏమైనా ప్రపంచ పోలీసా?, లేక ప్రపంచ రాజ్యాధిపతా, ఈ అహంకార పూరితమైన దోరణిని యావత్ ప్రపంచం ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ పేరుతో ఈ చర్యకు పాల్పడినట్లు అమెరికా చెబుతుందని, ఐక్య రాజ్య సమితి విడుదల చేసిన డ్రగ్స్ సరఫరా చేసే దేశాల జాబితాలో వెనుజులా లేదన్నారు. ఈ విషయం అన్ని దేశాలకు తెలుసని చెప్పారు. అయిన్పటికీ డ్రగ్స్ పేరుతో దాడి చేయడానికి ప్రధానమైన కారణం ప్రపంచంలోనే 17 శాతం ఆయిల్ నిక్షపాలు, బంగారం, గ్యాస్ నిక్షపాలు వెనుజులాలో ఉండటంతో ఈ సహజ సంపదపై ఆధిపత్యాన్ని కోల్పోయిన అమెరికా కంపెనీలు తిరిగి ఆ పెత్తనాన్ని సాధించడానికే, అమెరికా ఈ అక్రమదాడికి పాల్పడినట్లు వెల్లడించారు. దీనిని ప్రపంచ దేశాలైన రష్యా, చైనా, బ్రిజిల్, యూరోపియన్ యూనియన్, ఫ్రాన్స్ వంటి దేశాలన్నీ ఖండిస్తున్నా సరే మన పాలకులు మాత్రం మౌనంగా ఉన్నారని తెలిపారు. ఇది దేశానికే సిగ్గు చేటైన విషయమని పేర్కొన్నారు. దేశ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి ఈ దాడిపై నోరు తెరవలేదన్నారు. బహుశా ట్రంప్ కు, అమెరికాకు వ్యతిరేకంగా మాట్లాడితే వీళ్లను కూడా జైలులో పెడతారనే భయం వాళ్లను పీడిస్తున్నట్లు కనిపిస్తుందని చెప్పారు. ఇంత బలహీనమైన, అవకాశవాద విధానాలు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి ఈ దుర్మార్గమైన, దురాక్రమణ దాడిని ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింలు, కమిటి సభ్యులు యాదగిరి, కృష్ణ, నాయకులు అశోక్, బాలరాజు, ప్రభు, హనుమంత్, మంజుల, దత్తు, సాయిలు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష



సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**సంగారెడ్డి టౌన్ జనవరి 05 (జనం సాక్ష)** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ జాబితా సవరణ పై వివిధ రాజకీయ నాయకులతో సోమవారం సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డిలో 38 వార్డ్‌ల వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో కొన్ని సవరణలు అవసరం ఉన్నాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అభ్యంతరాలు అన్ని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. తుది జాబితా పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డ్రాఫ్ట్‌లో ఏమైనా పొరపాట్లు ఉంటే అభ్యంతరాలు తీసుకుంటామని, తొందర్లోనే అభ్యంతరాలు పరిష్కరించి తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసి 10.01.2026రోజు ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విశాల్, రెవెన్యూ ఆఫీసర్ సూర్య ప్రకాష్, అధికారులు, వివిధ రాజకీయ పార్టీ ల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై వినతిపత్రం : భాజపా



**పాపన్నపేట, జనవరి 5 (జనంసాక్షి) :** అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని భాజపా మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి పేర్కొన్నారు. సోమవారం పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్‌కు అన్నదాతల సమస్యలపై పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా పేరు పొందిన తెలంగాణలో అమలు కాని వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. రైతులకు సన్న రకం వడ్లపై క్వింటాలకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇంకా 45 శాతం లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. కావున తక్షణమే పూర్తి స్థాయిలో బోనస్ అందించాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. సింగూరు సాగు జలాలపై ఆధారపడిన పాపన్నపేట మండలంలో పంటలు సాగు చేయడం జరుగుతుందని,కొంత కాలం వనదుర్గా ప్రాజెక్టు లోకి సాగు నీరు రాదని ప్రకటించిన నేపథ్యంలో పంట నష్టపోయే రైతులకు ప్రభుత్వం ఏ రకంగా ఆదుకుంటుందో సింగూరు నీటి విడుదలపై అధికారులు స్పష్టమైన హామీని రైతులకు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు,నార్సింగి గ్రామ ఉపసర్పంచ్ శ్రీరామ్ నరేష్,సీనియర్ నాయకులు ఆకుల సుధాకర్,మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు,ఉపాధ్యక్షుడు బొక్కల బాగేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వడ్ల భాగేష్ తదితరులు ఉన్నారు.



# పెద్దాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మారుస్తా

**- గ్రామ సర్పంచ్ - కేశమల్ల అనుష కృష్ణ**

**వెల్దండ జనవరి 05 ( నంసాక్షి) :** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సోమవారం పెద్దాపురం గ్రామంలో ఉన్న పిచ్చి మొక్కలను గుంతలు గుంతలు ఉన్న రోడ్లను జెసిబి సహాయంతో క్లీన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహ కారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానంటూ సర్పంచ్ కృష్ణ ప్రజలు నాపై నమ్మకంతో కట్టబెట్టిన ఈ బాధ్యతని నిర్వీర్యంగా గ్రామానికి అంకితం చేస్తూ ప్రజా సేవలో ముందుంటానని తెలియజేశారు. గ్రామంలో ఎలాంటి కావాల్సిన నిజమైన సంఘటనలు జరగకుండా ప్రతి వాడ వాడకు సిసి రోడ్లతో పాటు వీధిలైట్లు అండర్ డ్రైనేజీలను ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వున్నా ప్రతి వార్డ్‌కు, ప్రతి గల్లీకి రోడ్ ఇరువైపులా శుభ్రంగా చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, దుర్గాపురం యాదయ్య, మల్కేడి సురేష్, వరికుప్పల ఆంజనేయులు, గంగాపురం రామనాథం, కాటిక అర్జున్, వార్డ్ మెంబర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ ఉద్యోగి మహమ్మద్ ఖాజా మృతి





**నాగర్ కర్నూల్ జనవరి 5 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఇరిగేషన్ శాఖ ఉద్యోగి మహమ్మద్ ఖాజా (60) సోమ వారం మృతి చెందారు. వారం రోజుల క్రితం హౌసింగ్ బోర్డ్ నుంచి బస్టాండ్ వైపు వస్తుండగా వెనుక నుంచి ఆటో ఢీకొట్టడంతో ఆయన తలకు బలమైన గాయాల య్యాయి. ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం నాగర్ కర్నూల్ లో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మహమ్మద్ ఖాజా మృతి పట్ల ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, ముస్లిం సంఘాల నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# భారత రాజ్యాంగం ప్రకారం 15% ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి

**మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05(జనం సాక్షి):** మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ల సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కి జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్లలో మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియను భారత రాజ్యాంగం ప్రకారం 15% ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని, ఇట్టి 15% రిజర్వేషన్‌ని మహబూబ్నగర్ మున్సిపల్ డివిజన్లు ఇప్పుడు 60గా విభజించబడినవి కాబట్టి 60 గ విభజించబడిన డివిజన్లను 15% ప్రకారం అయితే 9 డివిజన్లను ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంటుందన్నారు. మరి ఈ ప్రక్రియను పారదర్శకంగా 15% రిజర్వేషన్ ప్రకారమే మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మారుగళ్ళ సాయిబాబా, బాలస్వామి బాలస్వామి, బాలప్ప తదితర రాజకీయ పార్టీలు పాల్గొన్నారు.





## మన గ్రోమోర్‌లో పంపిణీకి సిద్ధంగా 400 డీఏపి బస్తాలు

- మండల ఏఓ అభినాష్ వర్మ

**న్యాల్ కల్, జనవరి 5, (జనం సాక్షి) :** న్యాల్‌కల్‌లోని మన గ్రోమోర్ కేంద్రంలో పంపిణీ చేసేందుకు 400 డీఏపి బస్తాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బస్తా ధర రూ:1350 చొప్పున రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో సూచించారు.

## మంచినీటి సమస్యలు పరిశీలించిన అధికారులు



**చిన్న శంకరం పేట జనవరి 5 (జనం సాక్షి)**

మండలంలోని గజ గట్లపల్లి గ్రామంలో సర్పంచ్ నాగభూషణం ఆధ్వర్యంలో మంచినీటి సమస్య తలెత్తకుండా వేసిన బోర్లను ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ స్వప్న పరిశీలించారు. గ్రామంలో వేసిన బోరుబావులకు మోటర్ బిగించాల్సిన అవసరం ఉందని గ్రామంలోని పలు సమస్యలను ఏఈకి వివరించారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలు అభివృద్ధి చేస్తానని సర్పంచ్ తెలిపారు.

## సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా హలవత్ మోహన్ నాయక్



**చిన్నశంకరంపేట జనవరి 5( జనం సాక్షి ):** మెదక్ జిల్లా కేంద్రంలో వెంకటేశ్వర గార్డెన్లో నిర్వహించిన జిల్లా సర్పంచుల సమావేశంలో జిల్లా సర్పంచుల ఫోరం కార్యవర్గంను ఎన్నుకోబడింది. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా హలవత్ మోహన్ నాయక్‌ను, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు చల్లగొని వెంకటేష్ యాదవ్, జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, చిట్కుల మైపాల్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

- రేగోడ్ ఎస్సై పోచయ్య

**రేగోడ్, జనవరి05(జనంసాక్షి):** ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రేగోడు ఎస్సై పోచయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్ఐ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రేగోడు లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పోచయ్య మాట్లాడుతూ వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఎడమ చేతి వైపు రోడ్డు డివైడర్ ఉన్న ప్రాంతం నుంచే పాదాచారులు నడవాలని ముందు వెనుక చూసుకొని క్రాసింగ్ ఉన్న చోట రోడ్డును దాటాలని సూచించారు. చదువుకునే వయస్సులో విద్యార్థులు వాహనాలను నడపవద్దని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, జనవరి 5 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్లు మాధురి,పాండు ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన,తదితర అంశాలతో పాటు పంచాయతీ, వ్యవసాయ, డిడబ్ల్యుఓ, హౌసింగ్, లేబర్, పి డబ్ల్యు డి, డిఆర్‌డిఓ, మున్సిపల్, రెవెన్యూ, బిసిడిఓ, మైన్స్, డిఎస్‌సిఓ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్‌కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకుఆదేశించారు. ప్రజావాణి లో 42 అర్జీలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ ఏఓ, ప్రజలు పాల్గొన్నారు.



## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

- సీఐ రేణుకా రెడ్డి

**అల్లాదుర్గం జనవరి 5 (జనంసాక్షి)**

వాహన దారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ,సీటు బెల్టు ధరించాలని అల్లాదుర్గం సీఐ రేణుకా రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా సోమవారం అల్లాదుర్గం లోని జాతీయ రహదారి అండర్ పాస్ బ్రిడ్జి వద్ద వాహనదారులకు హెల్మెట్ వాడటంతో పాటు రోడ్డు నియమ, నిబంధనలపై సీఐ రేణుకా రెడ్డి అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్లో మాట్లాడవద్దని, కొద్దిపాటి నిర్లక్ష్యమే ప్రమాదానికి దారి తీస్తుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. లైసెన్స్, ఆర్సీ వెంట ఉండాలన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణం చేయవద్దన్నారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ సారించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల పట్టివేత

పేకాటలో పాల్గొని పరారైన వ్యక్తులు గుండమ్మ సాయిలు,పుట్టి బందాల సత్యనారాయణ,బెస్త వెంకటేశం, బుద్ధి సాయమ్మ,కర్రె సాయమ్మ సాయిలు, కోలా ధన్ సింగ్‌లని అధికారులు వెల్లడించారు. రూ. 26.183 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను సంబంధిత ఠాణాకు తరలించి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. పరారైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట,బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని సూచించారు. స్థానిక ఎస్ఐ



శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట జనవరి 5( జనం సాక్షి ):**

సదాశివపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న అధ్యక్షతన పట్టణంలోని 26 వార్డు నేతలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై దిశ నిర్దేశం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సదాశివపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని గుర్తు చేసారు. నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారం లేదని అధైర్య పడాల్సిన పనిలేదు అని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. రిజర్వేషన్ ఏంవచ్చిన ఐక్యంగా కలసి పని చేసుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పన్ అపర్ణ శివరాజ్ పాటిల్, కొత్త గొల్ల కృష్ణా, కోడూరు అంజయ్య కోడూరు రమేష్, పట్టణ వార్డు ముఖ్యులు , మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





# పరిశ్రమల అభివృద్ధికి భూసేకరణ కీలకం

**- రైతుల పరిహార అవార్డుల్లో ఆలస్యం వద్దు - పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్**

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 05 (జనం సాక్షి)** జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి భూసేకరణ అత్యంత కీలకమని, భూసేకరణకు భూములు ఇచ్చిన రైతులకు చెల్లించాల్సిన పరిహార అవార్డుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిమ్జ్, రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులతో భూసేకరణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టీజీఐఐసీ ప్రాజెక్టులకు మొత్తం 12,635 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 6,500 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు వెల్లడించారు.

పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, చట్టబద్ధ ప్రయోజనాలతో కూడిన పరిహార అవార్డులు రైతులకు ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో చెల్లించాలని అధికారులను ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్‌ఉ× పరిధిలో మిగిలి ఉన్న భూముల స్వాధీనాన్ని వేగవంతం చేసి, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు వెంటనే అప్పగించాలని సూచించారు. ఫేజ్‌ఉ×లో బర్దిపూర్, యెల్గోయి గ్రామాల రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు . ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి విశాలాక్ష, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్ సంగారెడ్డి, జహీరాబాద్ ఆర్డీఓ లు రాజేందర్, దేవుజా అధికారులు పాల్గొన్నారు.




# ప్రజల కోసమే పోలీసు వ్యవస్థ

**ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ**

**మెదక్ జిల్లా బ్యూరో,జనవరి 05 (జనం సాక్షి)** ప్రజల కోసమే పోలీసు వ్యవస్థ పని చేస్తుందని... ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా ఇవ్వాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాలను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు కు నేరుగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్య లను క్షణ్ణంగా పరిశీలించి, వెంటనే



సంబంధిత సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్‌ఇన్స్‌పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని, ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ తెలిపారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన భీమ లక్ష్మణ్

**చేర్యాల జనవరి 05 (జనం సాక్షి) :** ట్రై పోలీస్ కమిషనరేట్ల పునర్విభజనలో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఎం. రమేష్ రెడ్డి మంగళ వారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ ముదిరాజ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజల అవసరాల దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రై పోలీస్ మరింత పటిష్టం చేస్తూ సమర్థవంతమైన అధికారులను నియమిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాడని, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా ఎం. రమేష్ రెడ్డిని నియమించడం సంతోషంగా ఉందన్నారు.



# కారు బైక్ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

**చేర్యాల జనవరి 05 (జనం సాక్షి) :** చేర్యాల పట్టణంలోని చేర్యాల రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద సోమవారం కారు,బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం ప్రకారం.. రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో పని నిమిత్తం వచ్చి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్పందించిన స్థానికులు సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలతో సమావేశం

**చేర్యాల జనవరి 05 (జనం సాక్షి) :**చేర్యాల మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా పట్టణంలోని ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకుల అధ్యక్షలతో ప్రచురణ చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పైన అభ్యంతరములు, అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. చేర్యాల మున్సిపాలిటీలో 12 వార్డులలో గల ఓటర్ లిస్టు లను అన్ని పార్టీల రాజకీయ నాయకులు పరిశీలించడం జరిగింది. ఏవైనా ఓట్లు వేరే వార్డులలోకి వచ్చిన లేదా ఏమైనా తప్పులు దొర్లిన అటువంటి వాటిని సరి చేయడానికి, కొత్త ఓటర్లను నమోదు చేసుకొనుటకు మీసేవ కేంద్రాలలో అనుమతి ఉన్నట్టు, ఎవరైనా ఓటు నమోదు చేసుకొనివారు త్వరగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల వారు, పట్టణ పౌరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ నుండి కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.




# టిజీవో సేవలు అమోఘం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 5 (జనం సాక్ష):** టి జి ఓ సేవలు అమోఘం అని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టిజిఓస్ యూనియన్ తరపున జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీజీవో అధ్యక్షులు విట్టల్, సెక్రెటరీ నాగభూషణం, ట్రెజరర్ శ్రీనివాస్, అసోసియేట్స్ ప్రెసిడెంట్ ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ వేణు, జాయింట్ సెక్రెటరీ నాగ రాజు, ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్, ఆఫీస్ సెక్రటరీ బాల్ రెడ్డి, డి పి ఆర్ ఓ రాజు లింగేశ్వర్ వారితో పాటు వివిధ శాఖలకు చెందిన హెచ్వోడీస్ దేవకుమార్, ఎల్లయ్య, శ్రీనివాస్, అనిల్ కుమార్ మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచినారు. మంచిగా పని చేసి ముందు వరుసలో మెదక్ జిల్లాను తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

# సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఆవుల గోపాల్ రెడ్డి

**చిన్న శంకరం పేట జనవరి 05 (జనం సాక్షి)** మండలంలోని జంగారాయి గ్రామ సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి ని జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అలాగే చిన్న శంకరం పేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కామారం తండాకు చెందిన సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్ ఎంపికయ్యారు. ఒకే మండలానికి చెందినవారు ఇద్దరు అధ్యక్షులు అయినారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వీరిని సర్పంచ్లు ఎన్నుకున్నారు. వీరి ఎంపిక పట్ల మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వీరిని అభినందించారు.




## మెదక్ జిల్లా సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడిగా సబ్బని వెంకటేష్

**తూప్రాన్ జనవరి 05 (జనం సాక్షి) :** మెదక్ జిల్లా సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడిగా తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సబ్బని వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భ ంగా సబ్బని వెంకటేష్ మాట్లాడుతూ, సర్పంచ్‌ల ఫోరం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, అలాగే ఘనపూర్ గ్రామ సర్పంచ్‌గా తనపై ప్రజలు పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలిచి ఉత్తమ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, సబ్బని సుమంత్, తాజా మాజీ ఎంపీపీ గడ్డి వెంకటేష్ యాదవ్, బజారు సత్యనారాయణ గౌడ్ ల తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సబ్బని వెంకటేష్‌ను అభినందించారు.

